జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 8 | మార్చి | 2026 ◆ పేజీలు : 10



# సృష్టికి మూలం... ఆమె

- మహిళలు లేనిదే ప్రపంచమే లేదు
- మహిళా సాధికారత దిశగా నడిపించడమే మహిళా దినోత్సవ లక్ష్యం
- నేటి మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తూ సత్తా చాటుకుంటున్నారు

**అశ్వారావుపేట, మార్చి 07, ప్రజా జ్యోతి:** మహిళలు లేనిదే ప్రపంచం లేదు. మహిళలంటే అవనిలో సగం, ఆకాశంల్లో సగం అని చెప్పుకుంటాం. కానీ వారికి సమాజంలో ఉద్యోగాలు చేయడానికి ఏపాటి అవకాశాలు ఉంటాయో పెద్దగా చెప్పాల్సిన పని లేదు. సృష్టికి మూలం ఆమె అని పూజిస్తాం, గౌరవిస్తాం, గుదులు కట్టే మనమే తల్లి గర్భం నుంచి ఆడపిల్ల బయటకు రాకుండానే చిదిమేస్తాం. భగవంతుని ఆశీర్వాదంతో మనుషులుగా చేసే వికృత శాస్త్రలను ఎదుర్కొని వచ్చినవారు గృహిణిగా, తల్లిగా, ఉద్యోగగా, ప్రజాప్రతినిధిగా అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పని చేస్తున్నారు.. అయినా ఆమెకు అవకాశాల్లో మాత్రం అడుగడుగునా అందని ద్రాక్షలే అమ్మాయి పుట్టినప్పటి నుంచి కుటుంబంలో, సమాజంలో ఎన్నో ఆంక్షలను ఎదుర్కొంటుంది. వెనకబడిన దేశాల్లోనే కాదు, అగ్రరాజ్యాలుగా దూసుకెళ్తున్న సమాజాల్లోనూ చాలా వరకూ మహిళలకు

మిగతా 2 లో...

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం



- సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు
- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7 ,ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే

మిగతా 2 లో...

# పాల్వంచలో పుట్టగొడుగుల పుట్టకొస్తున్న పాల విక్రయ కేంద్రాలు

- స్వచ్ఛమైన గేదె పాలు అంటూ ఫ్లెక్సీలు పెట్టి విక్రయాలు
- ప్రజలకు అమ్మే పాలు స్వచ్ఛమైన వా ? లేక కల్తీ పాలా?
- పాల్వంచ మండలంలో ఎన్ని గేదెలు నుండి ఎన్ని లీటర్లు పాలు పాల్వంచకు వస్తున్నాయి?
- రసాయనిక పదార్థాలతో తయారుచేసి పాలను విక్రయిస్తున్నట్టు అనుమానాలు




- పట్టించుకోని తనకి శాఖ అధికారులు

5లో...

# భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



**భద్రాచలం, మార్చి 7,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్వామివారి చరిత్ర, ఆలయ విశిష్టత గురించి దేవస్థాన అధికారులు న్యాయమూర్తికి వివరించారు. దర్శనానంతరం దేవస్థానం తరపున స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి మహిళలు ఆదర్శంగా నిలవాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్ మార్చి 7, ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని అన్నారు. విద్యావంతురాలైన మహిళ అన్ని రంగాల్లో తన ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగగలదని తెలిపారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు . మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిలో చాలా సంక్షేమ కార్యక్రమాలు మహిళల పేరుమీదే మంజూరు చేయబడుతున్నాయని తెలిపారు. ప్రతి రంగంలో మహిళలు ముందుకు వచ్చి తమ సామర్థ్యాలను నిరూపిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ మహిళల పట్ల లింగ వివక్ష తొలగింపు కుటుంబ వ్యవస్థ నుండే ప్రారంభం కావాలని అన్నారు. తల్లిదండ్రుల ఆలోచనా విధానం మారినప్పుడే సమాజంలో సమానత్వం

మిగతా 2 లో...

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి...)

ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అదేవిధంగా ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్–రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధికి మహిళలు ఆదర్శంగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి...)



సాధ్యమవుతుందని తెలిపారు . పనిచేసే మహిళలపై ఎటువంటి వేధింపులు జరగ కుండా ఉండేలా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ మహిళల సాధికారతకు విద్య, అవగాహన , ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. "బేటీ బచావో – బేటీ పడావో" కార్యక్రమం ద్వారా బాలికల విద్య, భద్రత , సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు . ప్రతి కుటుంబంలో బాలికలకు సమాన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. అదేవిధంగా ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మహిళా కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, వివిధ శాఖల మహిళా అధికారులు, కార్పొరేటర్లు, మహిళా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,మహిళా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం... ఆమె

(మొదటి పేజీ తరువాయి...)



అవకాశాలు తక్కువే ఉన్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. అందుకే వాటిని అందిపుచ్చుకుని, ఆంక్షలను బద్దలు కొట్టడానికి ఆమె సమరశంఖం పూరించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భవించింది. అతివలను చైతన్యపరిచి, వారిలోని ప్రతిభను చాటే ఓ చారిత్రక ఘట్టానికి పునాదిగా మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తారు.. ఇంతకీ మార్చి 8 రోజే ఎందుకు ఈ దినోత్సవం? దీని వెనక చరిత్ర ఏంటి? వంటి విషయాలు చాలా మందికి తెలియదమార్చి 8 వచ్చిందంటే చాలు మహిళలందరూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ రోజున మహిళామనులంతా జెండర్ ఈక్వాలిటీ ప్రచారమే ఉమెన్స్ డే లక్ష్యంగా చేసుకుని ప్రచారాన్ని కొనసాగిస్తుంటారు. ప్రపంచంలోని మహిళలు పురుషులకు సమానంగా విద్యా, ఉద్యోగ, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం రాటుకుంటున్నారు. వివిధ ప్రాంతాలలో మహిళలకు గౌరవం, గుర్తింపు, ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం. మహిళా దినోత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. ప్రతి ఏడాది మహిళలు జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టింది. 1908 మే 3వ తేదీన తక్కువ పనిగంటలు, పనికి తగిన వేతనం. ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు ప్రదర్శన చేశారు. 1909 ఫిబ్రవరి 28న మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది 1914 వరకు మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగాయి. అప్పటి నుంచి మార్చి 8ని మహిళా దినోత్సవంగా ప్రకటించుకున్నారు. తరువాత అన్ని దేశాల్లోనూ మార్చి నే మహిళా దినోత్సవంగా తీర్మానించారు. 1914 లో జర్మనీ జరుపుకున్న మహిళా దినోత్సవాన్ని మహిళా ఓటు హక్కు కోసం అంకితమిచ్చారు. 1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు ఆహారం శాంతి డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాల్ నికోలస్ 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును మంజూరు చేసింది. మహిళలు ఈ సమ్మెకు దిగిన రోజు జూలియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 23 ఆదివారం గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం చూస్తే అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. 1977 తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం బహుత ప్రాముఖ్యత సంతరించుకుంది. అప్పుడు మార్చి 8ని మహిళా హక్కులు, ప్రపంచ శాంతి దినంగా ప్రకటించాలని యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ పిలుపునిచ్చింది. 2011లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శతాబ్ది వేడుకలు కూడా జరిగాయి. సాంకేతికంగా చెప్పాలంటే.. ఈ ఏడాది జరిగేది 108వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సామాజికంగాను, రాజకీయాల్లోనూ, ఆర్థిక రంగంలోనూ మహిళలు ఎంత మేరకు ఎదిగారో తెలుసుకుని, వేడుక చేసుకునే రోజుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మారిపోయింది.

### ››› భారతదేశంలో మహిళా హక్కుల పోరాటం

భారతదేశంలో తొలిగా అహ్మదాబాద్ లో అనసూయా సారాభాయ్ టెక్స్టైల్ లేబర్ అసోసియేషన్ అనే పేరుతో కార్మికసంఘం ప్రారంభించింది. భారత కార్మికోద్యమంలో కార్మిక స్త్రీలను సంఘటితం చేసిన మహిళా నేతలలో సుశీలా గోపాలన్, విమలారణదివే, కెప్టెన్ లక్ష్మీ సెహగల్, ఆహల్యా రంగ్నేకర్, పార్వతీకృష్ణన్ ప్రముఖులు, ఈ పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం తరువాత కార్మికుల బ్రతుకులు మెరుగయ్యాయి. కార్మికుల పని పరిస్థితులు, వేతనాలు, మహిళా కార్మికుల గురించి చట్టాలను చేయబడినవి. 1991లో ప్రారంభమైన సరళీకరణ విధానాల ప్రభావంవలన ప్రైవేటు రంగం బలపడడంతో మహిళా కార్మికుల చట్టాల అమలు కుంటుబడుతున్నది. దీనికి వ్యతిరేకంగా పోరాటాలలో మహిళలు పాల్గొనడం, నేతృత్వం వహించడం మెరుగుపడవలసివుంది.

### ››› ఇప్పటికీ ప్రతిఫలం లేకుండా మహిళా సేవలు

ఇప్పటికీ మనదేశంలో ఎక్కువ మంది మహిళలు కేవలం గృహనిలుగానే మిగిలిపోతున్నారు. ఎలాంటి. ప్రతిఫలం లేకుండా సుమారు 6 గంటల పాటు ఉచిత సేవలు అందిస్తూనే ఉన్నారు చాలా ప్రాంతాల్లో ఇప్పటికే సమానమైన వేతనం కూలీ ఇవ్వడం లేదన్నది స్పష్టంగా కనిపిస్తూనే ఉంది నేటికీ మహిళ గాను శ్రామిక మహిళ గాను పౌరురాలుగాను ఆమె దోపిడీకి గురవుతూనే ఉంది. ఇన్ని సమస్యలు చుట్టుముడుతున్న కొందరు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి ప్రపంచానికే గర్వకారణంగా నిలుస్తున్నారు. అటువంటి వారికి ఎన్నో దన్నుగా నిలవాల్సిన అవసరం అవకాశాలు కల్పించాల్సిన సందర్భం కచ్చితంగా మనం దరికి ఉందనేది మనం అంగీకరించాల్సిన వాస్తవం.

## మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో 5వ తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

● అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చే 7 ,ప్రజా జ్యోతి** పాల్వంచ మండల పరిధిలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో 5వ తరగతి లో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం..చందు , ఫిజికల్ డైరెక్టర్ ఎస్ బాలసుబ్రమణ్యం లు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ తరగతి లో 40 సీట్లు (న్యూ అడ్మిషన్), బ్యాక్ లాగ్ సీట్లు 6వ తరగతి 7సీట్లు,9వ తరగతిలో 4సీట్లు ,10వ తరగతిలో 1సీటు మొత్తం 12సీట్లు ఉన్నాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు, అనంతరం అడ్మిషన్ కు సంబంధించిన బ్రోచర్ను ప్రధానోపాధ్యాయులు చందు ఆవిష్కరించారు, ఈ సమావేశంలో హెచ్ఎం, ఫిజికల్ డైరెక్టర్ తో పాటు స్టాఫ్ సెక్రటరీ ఎస్.బాలు, స్వరూప రాణి,సతీష్ కుమార్,ఇంగ్లీష్ బాలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ కాలనీ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ కు వినతి



**భద్రాచలం,మార్చి 7,ప్రజా జ్యోతి :** భద్రాచలం పట్టణం లోని ఏఎంసీ కాలనీలో నెల కొన్నపలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక నాయకులు సర్పంచ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు తోకల ప్రసాద్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదల సమయంలో కాలనీలోని ఇండ్లలోకి నీరు చేరి, విషసర్పాలు ఇండ్లలోకి రావడం వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే పక్కా డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండి దోమలు విస్తరిస్తున్నాయని, దీని వల్ల పలువురు విషజ్వరాల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. కావున భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో పక్కా డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కాలనీలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో తాగునీటి సదుపాయం లేకపోవడంతో అక్కడ బోర్ వేయించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై చర్యలు తీసుకోవాలి

- ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్



**భద్రాచలం, మార్చి 7,ప్రజాజ్యోతి :**దుమ్ముగూడెం మండలం రేగుపల్లి–2 ఆశ్రమ పాఠశాలలో చోటుచేసుకున్న విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేసి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేగుపల్లి–2 ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని హాస్టల్‌లో ఉన్న సమస్యలపై ప్రశ్నించినందుకు ప్రధానోపాధ్యాయుడు వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. హాస్టల్‌లో మెనూ సక్రమంగా పాటించకపోవడం, పరిశుభ్రత లోపించడం వంటి సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకు విద్యార్థినిపై ఒత్తిడి తెచ్చారని తెలిపారు. ఈ వేధింపుల కారణంగానే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు పేర్కొంటున్నారని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన రక్షణ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్లలో మెనూ పాటించకపోవడం, అవసరమైన సౌకర్యాలు లేకపోవడం వంటి విషయాలపై విద్యార్థులు ప్రశ్నిస్తే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. పిల్లల సంక్షేమాన్ని చూసుకోవాల్సిన అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని విమర్శించారు.ఈ నెల నాలుగో తేదీ మధ్యాహ్న సమయంలో విద్యార్థిని నెయిల్ పాలిష్ సీసాను పగలగొట్టి అందులోని రసాయనాన్ని తీసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.విద్యార్థులు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడమే నేరంగా మారకూడదని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు రక్షణ కల్పించాలని ఐటిడిఎ అధికారులను కోరారు. లేకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఐటిడిఎ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఇల్లందు టౌన్, మార్చి 7, ప్రజాజ్యోతి:**మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా శనివారం మండలంలోని విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపసర్పంచ్ గూడెల్లి రేణుక, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లకు పూల బొకేస్, స్వీట్లు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యతని మహిళలు లేకుంటే ఈ సమాజమే లేదన్నారు. ఈ సమాజం ముందుకు సాగడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో కూడా వివిధ స్థాయిలో ఉన్న మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలను గౌరవించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి రజనీకాంత్, హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా కుమారి, ఉప సర్పంచ్ గుడ్డెల్లి రేణుక, వార్డు సభ్యులు దారావత్ వసంత, రెంటల సదా, గుగులోత్ భద్రు, స్కూల్ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పంచాయతీ పెద్దలు కాశీ కుమార్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ: అడిషనల్ కలెక్టర్ విద్యాచందన

**ఇల్లెందు, మార్చి 7, ప్రజాజ్యోతి:**గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అడిషనల్ కలెక్టర్ విద్యా చందన సూచించారు. శనివారం ఇల్లందు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన – ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో పలు పంచాయతీలను ఆమె పరిశీలించారు. గ్రామపంచాయతీలో పేరుకుపోయిన చెత్తను సిబ్బంది అధికారులతో కలిసి స్వయంగా తొలగించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన ప్రతి ఒక్కరు పంచాయతీలలో పరిశుద్ధ లోపం లేకుండా కాలువలను శుభ్రం చేయాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామాలను స్వచ్ఛత వైపు ముందుకు తీసుకెళ్లాలని పూర్తి చేశారు. ఎంపీడీఓ దన్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.



## రామాలయం పరిసరాల్లో మట్టికుప్పలు తొలగించాలి

- శ్రీరామనవమి వేడుకల దృష్ట్యా పనులు వేగవంతం చేయాలని బిఆర్ఎస్ నేతల సూచన



**భద్రాచలం,మార్చి 7,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం విస్తా కాంప్లెక్స్ సమీపంలో పేరుకుపోయిన మట్టికుప్పలను వెంటనే తొలగించి పనులను వేగవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారికి సూచించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.గత సంవత్సరం మే నెలలో రామాలయం విస్తా కాంప్లెక్స్ పక్కన ఉన్న దుకాణాలను అభివృద్ధి కార్యక్రమాల భాగంగా తొలగించినప్పటికీ, తొమ్మిది నెలలు గడిచినా ఆ ప్రాంతంలో మట్టికుప్పలు అలాగే పేరుకుపోయి ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. దీంతో ఆలయానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారిని కలిసి సమస్యను వివరించి, రామనవమి పండుగ సమీపిస్తున్న వేళ ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మట్టికుప్పలను వెంటనే తొలగించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి మానే రామకృష్ణ, సహ సమన్వయకర్త పూర్ణచంద్రరావు, ఏడవ వార్డు సభ్యుడు కావూరి గోపి, ఉడత రమేష్, అకోజు సునీల్, మన్మధరావు, బాబి, రావూరి కిరణ్ పాల్గొన్నారు.

## ఇందిరానగర్ పంచాయతీలో 99 రోజుల కార్యాచరణ




**ఇల్లందు, మార్చి 7, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పాయం లలిత పంచాయతీ సిబ్బందిచే చెత్తను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పంచాయతీ పరిధిలోని 10వ వార్డులో పిచ్చి మొక్కలను తొలగించడం పాటు వార్డులలో నెలకొన్న సమస్యలను సైతం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బియ్యాని సుదర్శన్, అంగన్ వాడి టీచర్ కమల, మల్టీపర్పస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామికి బంగారు మధుపర్క పాత్ర విరాళం

- నిత్య కళ్యాణ సేవల కోసం అమెరికా వాస్తవ్య దంపతుల కానుక



**భద్రాచలం కల్చరల్ ,మార్చి 7,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి అమెరికా వాస్తవ్యులు ఆజరాపు శేషగిరిరావు, శ్రీమతి సరోజిని దంపతులు బంగారు మధుపర్క పాత్రను విరాళంగా సమర్పించారు. దేవస్థానంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య కళ్యాణ మహోత్సవంలో వినియోగించేందుకు ఈ పాత్రను స్వామివారికి సమర్పించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.సుమారు ఎనభై గ్రాముల బరువున్న ఈ బంగారు మధుపర్క పాత్ర విలువ దాదాపు (1400000)పద్నాలుగు లక్షల రూపాయలుగా అంచనా వేయబడింది. దంపతులు స్వామివారిపై ఉన్న భక్తి, విశ్వాసంతో ఈ విలువైన కానుకను సమర్పించినట్లు తెలిపారు.దేవస్థాన అధికారులు దాత దంపతులను అభినందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వాదాలు అందించారు. భద్రాచలం దేవస్థానంలో ప్రతిరోజు జరిగే నిత్య కళ్యాణ సేవలో మధుపర్క పాత్రకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉండటంతో భక్తులు భక్తిశ్రద్ధలతో ఇలాంటి విరాళాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీరామనవమి కళ్యాణానికి ఆన్లైన్ సెక్టార్ టిక్కెట్లు

- మార్చి 27న కళ్యాణ మహోత్సవం, 28న పట్టాభిషేకం



**భద్రాచలం కల్చరల్ ,మార్చి 7,ప్రజాజ్యోతి :**భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే కళ్యాణ మహోత్సవం, పట్టాభిషేక కార్యక్రమాలకు సంబంధించిన సెక్టార్ టిక్కెట్లను ఆన్లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు దేవస్థాన ఈఓ దామోదర్ రావు తెలిపారు.మార్చి 27న నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, మార్చి 28న జరిగే పట్టాభిషేక కార్యక్రమాలను తిలకించేందుకు భక్తుల కోసం ప్రత్యేకంగా సెక్టార్ టిక్కెట్లను ఏర్పాటు చేశారు. ఈ టిక్కెట్లను దేవస్థాన అధికారిక వెబ్‌సైట్ ద్వారా భక్తులు ముందుగానే ఆన్లైన్‌లో పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు ఈ సందర్భంగా అధికారిక వెబ్‌సైట్ సేవలను ప్రారంభించారు. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకోవాలని సూచించారు.ఆన్లైన్ ద్వారా టిక్కెట్లు పొందడం వల్ల భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా కళ్యాణ మహోత్సవం, పట్టాభిషేక కార్యక్రమాలను వీక్షించే అవకాశం ఉంటుందని దేవస్థాన అధికారులు తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ముగింపు వేడుకలకు భారీగా హాజరు కావాలి



**పాల్వంచ, మార్చి 7, ప్రజాజ్యోతి:**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో శ్రీ శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 8, 2026 ఉదయం 9:45 గంటలకు పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రైవేట్ స్థలంలో జరగనుంది.సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో బంజారా సమాజానికి చెందిన ప్రజలు, నాయకులు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ వేడుకలకు తప్పకుండా హాజరై సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు రమేష్ రాథోడ్, భూక్య శ్రీనివాస్ నాయక్ ప్రజలను కోరారు.

## ప్రతి వార్డును శుభ్రం చేయాలి



**ఇల్లందు, మార్చి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్క వార్డును శుభ్రం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, కమిషనర్ గణేష్‌లు సూచించారు. శనివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 17వ వార్డులో చెత్త, సీ అండ్ డి వ్యర్థాలను సిబ్బందిచే తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో మున్సిపల్ పరిధిలోని వార్డులన్నీ శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. 99 రోజులపాటు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మహిళా దినోత్సవ వేడుకలను సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వార్డులలో ఫాగింగ్ చేపట్టడం జరుగుతుందని, తద్వారా దోమల సంచారం తగ్గుముఖం పట్టి ప్రజలు అనారోగ్య పాలు కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ జవాన్ ప్రకాష్, మున్సిపల్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు

- **ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు సన్మానం**



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 7,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనందకుమార్ మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో సమర్థంగా పని చేస్తున్నప్పటికీ ఇంకా ఆర్థికంగా అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు విద్యతో పాటు ఆర్థికంగా బలపడితే సమాజ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తారని పేర్కొన్నారు.పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సునంద రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు కలిసి ఎర్రగుంట పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులైన సులోచన, అబేధా, జరినాలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబురావు, బాలు, సుశీల, మోతిలాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

- **మహిళలు అన్ని రంగాల్లో ఉంటేనే సమాజాభివృద్ధి కుటుంబ అభివృద్ధి జరుగుతుంది**
- **కొల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి7 ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కార్యదర్శి కె కరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి పాల్గొని మాట్లాడుతూ మహిళలు నేడు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని ,ఇంకా మహిళలు అన్ని విధాల అన్ని రంగాలలోఉన్నత స్థానంలో ఉన్నప్పుడే సమాజాభివృద్ధి, కుటుంబా అభివృద్ధి జరుగుతుందని అన్నారు, మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేకును కట్ చేసి మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ కార్యదర్శి కే కరణకుమారి, ఆఫీస్ ఇన్చార్జి ఎం నవీన్ కుమార్, గ్రంథా పాలకురాలు జీ.మణిమృదుల, గ్రంథ పాలకులు వాణి రుక్మిణి, గీత విద్యార్థినీ, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు



## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి





**ఇల్లందు, మార్చి 7, ప్రజాజ్యోతి:** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. శనివారం మండలంలోని రెపల్లెవాడ గ్రామంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై గ్రామం అంతా కలియతిరిగి ప్రజానీకంతో కలిసి శ్రమధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, ఆంగన్ వాడీ పాఠశాలను సందర్శించి ప్రభుత్వం విధ్యార్థులకు అందిస్తున్న మెను, మౌళిక సదుపాయలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పల్లె అభివృద్ధిలో పరిడవిల్లాలనేదే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చెరువ చేసేందుకు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందనీ తెలిపారు. గ్రామాలలో అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు ఆమలు చేస్తామని స్పష్టం చేశారు. అర్హులలైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో నిర్వర్యంగా అనాది కాలం నుండి మరుగున పడి ఉన్న సమస్యలను,పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పథకాలు, అశయాలు ప్రజలకు మరింత చెరువ చేసేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపిపి మండల రాము, సీనియర్ నాయకుడు భోళ్ల సూర్యం, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఉప సర్పంచ్ మోకాళ్ళ స్రవంతి, పంచాయతీ సెక్రటరి భుక్య మెహన్, నాయకులు పోటు రవి, బింగి క్రిష్ణ, దండుగుల శివ, పరిటాల మల్లమ్మ, గుగులోత్ మంగిలాల్, అనుబత్తుల అనురాధ, అజ్మీర వాలి, గుగులోత్ నిరోశ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలి

- **ఏళ్లుగా పెండింగ్‌లో పనులు**
- **ప్రభుత్వం స్పందించాలని దళిత ప్రజా సంఘం డిమాండ్**



**భద్రాచలం,మార్చి 7,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి దళితులకు అందుబాటులోకి తీసుకురావాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారినా, కాలాలు మారినా దళిత కులాల పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో దళితులను కేవలం ఓటర్లుగానే చూస్తున్నారని విమర్శించారు.భద్రాచలం పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు సున్నం రాజయ్య హయాంలో నిధులు కేటాయించారని తెలిపారు. అయితే ప్రభుత్వాలు మారినా ఇప్పటివరకు ఆ నిర్మాణం పూర్తి కాలేదని చెప్పారు. దీంతో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుపేదలు తమ కుటుంబ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.పెద్ద ఫంక్షన్ హాళ్లలో కార్యక్రమాలు నిర్వహించడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు మంజూరు చేసినప్పటికీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఎందుకు పూర్తి కావడం లేదో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.కనీసం మహనీయుల జయంతులు జరిగే ఏప్రిల్ నెలలోనైనా ఈ నిర్మాణాన్ని పూర్తి చేసి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను షెడ్యూల్డ్ కులాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని అల్లాడి జయరాజ్ డిమాండ్ చేశారు.

## రెవెన్యూ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- **సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం,మార్చి 7,ప్రజాజ్యోతి :** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 10వ వార్డు రెవెన్యూ కాలనీలో అభివృద్ధి పనులకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.10వ వార్డు సభ్యుడు నిట్టా రాజు విజ్ఞప్తి మేరకు సర్పంచ్ పూనెం కృష్ణ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించామని చెప్పారు. ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య సదుపాయాల మెరుగుదలకు నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన నీటి సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు చెంచు సుబ్బారావు, బొంత రమణ, నర్రవాణి, పెద్దినేని లక్ష్మి, అభినేని వినీలారాణి, కావూరి గోపి, కారం సుజాత, కారం దుర్గారావు, తాటి ఉదయ్, ఇలమల అశోక్‌కుమార్, అనసూర్యతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, రెడ్డిబత్తుల కృష్ణారెడ్డి, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, పెద్దినేని శ్రీనివాస్, బుయ్యని శ్రీనివాస్, మహమ్మద్ జిందా, నవాబ్, దారపునేని రాంబాబు, నర్రా రాము, రాగం సుధాకర్, రాసముల్ల రాము, ఎండి బషీర్, చేగొండి శ్రీనివాస్, మాచినేని భాను, ముతోజు నాగేశ్వరరావు, హరినాథ్, లక్ష్మీకాంతం, అంబటి నాగరాజు పాల్గొన్నారు.

# పాల్వంచలో పుట్టగొడుగుల పుట్టకొస్తున్న పాల విక్రయ కేంద్రాలు

- స్వచ్ఛమైన గేదె పాలు అంటూ ఫ్లెక్సీలు పెట్టి విక్రయాలు
- ప్రజలకు అమ్మే పాలు స్వచ్ఛమైన వా ? లేక కల్తీ పాలా?
- పాల్వంచ మండలంలో ఎన్ని గేదెలు నుండి ఎన్ని లీటర్లు పాలు పాల్వంచకు వస్తున్నాయి?
- రసాయనిక పదార్థాలతో తయారుచేసి పాలను విక్రయిస్తున్నట్టు అనుమానాలు
- పట్టించుకోని తనకి శాఖ అధికారులు
- రాజమండ్రి లో జరిగిన ఘటన పాల్వంచలో జరగకముందే ముందే అధికారులు తనిఖీలు చేయాలని కోరుతున్న ప్రజలు




**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి 7:ప్రజా జ్యోతి** తెల్లగా ఉన్నవన్నీ పాలు __ తెల్లగా ఉన్నవన్నీ కళ్ళు అనే సామెత నిజమయ్యే పరిస్థితి నేడు నెలకొంటుంది, విషయానికొస్తే పాల్వంచలో రోజురోజుకి పాల విక్రయ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి, స్వచ్ఛమైన గేదె పాలు అంటూ ఫ్లెక్సీలు పెట్టి మరి ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, సాధారణ పాలు అయితే ఒక లీటర్ 60 రూ లు" కాగా స్వచ్ఛమైన పాలు కావాలంటే ఒక లీటర్ 80:00 రూపాయలు ధర నిర్ణయించి ప్రజలకు విక్రయిస్తూ జోరుగా పాల వ్యాపారం కొనసాగిస్తున్నారు, పాల్వంచలో ఈ పాల విక్రయ కేంద్రాలు పట్టణంలోని స్థానిక దమ్మపేట సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుండి కేఎస్పీ రోడ్డు మీదుగా అల్లూరి సెంటర్ వరకు పదుల సంఖ్యలో నెలకొల్పారు, పాల విక్రయ దారులు ప్రజలకు అమ్మే పాలు స్వచ్ఛమైన వా ?లేక కల్తీ వా ?అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి, పాల్వంచ మండలం, పరిసర ప్రాంతాల నుండి రైతులు పాల క్యాన్ల ద్వారా పాలను పాల్వంచకు తీసుకొచ్చి పాల విక్రయ కేంద్రాలలో పోస్తుంటారు, అసలు పాల్వంచ మండలంలో రైతులు వద్ద ఎన్ని గేదలు ఉన్నాయి? ఎన్ని లీటర్లు పాలు ఇక్కడకు వస్తున్నాయి?? అని ప్రజలు ప్రశ్నించుకుంటే పాల విక్రయ దారులు ప్రజలకు విక్రయించేది సగం పాలు ,సగం నీళ్లు అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి,

**ఇదిలా ఉండగా ...**

వివిధ రసాయనక పదార్థాలతో పాలను తయారు చేసి విక్రయించే వీలు లేకపోలేదు, నీళ్లలో యూరియా, హైడ్రోక్లోరిన్, రిఫండ్ ఆయిల్, వైట్ ఎనామిల్ పెయింట్ హైడ్రోజన్ పెరాక్సైడ్, నాణ్యతలేని పాలపొడి, వరి పిండితో పాలను తయారుచేసి అమ్మే అవకాశాలు కూడా లేకపోలేదు ఈ విధంగా నకిలీ కల్తీ పాలన తయారుచేసి విక్రయించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రతి రోజు ఉదయం ప్రతి ఒక్కరికి పాలతో ఎంతో అవసరం ఉంటుంది కావున పాలన విక్రయించే ముందు అన్ని విధాలుగా ఆలోచించి పాలను తీసుకుంటే మంచిదని పలువురు భావిస్తున్నారు, ప్రస్తుతం వస్తున్న వివిధ కంపెనీలతో వస్తున్న పాల ప్యాకెట్లు కంటే పాల విక్రయ కేంద్రం నుండి లభించే పాలు ఒకరకంగా మేలు చేస్తాయి కానీ, ఇటీవల రాజమండ్రిలో కల్తీ పాలు తాగి అనేకమంది మరణించిన సంఘటన చూస్తుంటే ఇకనుంచి ప్రతి రోజు పాల విక్రయ కేంద్రాల నుండి తీసుకునే పాలు స్వచ్ఛమైనవ లేక కల్తీవా ?అని చూసికొనాల్సిన పరిస్థితి నేడు నెలకొంది, నాణ్యతలేని పాలు విక్రయించే విక్రయదారుడు భరతం పట్టాలని పట్టణ ప్రజలు వాపోతున్నారు, ఉగాది పండుగ, రంజాన్ పండుగ సమీపిస్తున్నందున హిందూ ముస్లింలు ఎక్కువగా పాలు సేకరిస్తుంటారు కాబట్టి సంబంధిత శాఖల అధికారులు స్పందించి పాల విక్రయ కేంద్రాలపై నిఘా పెట్టాలని కోరుతున్నారు,రాజమండ్రిలో జరిగిన ఘటన ఎక్కడ జరగకుండా సంబంధిత తనిఖీ శాఖ అధికారులు పాల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి ప్రజలకు స్వచ్ఛమైన పాలు ప్రజలకు అందే విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు, అదేవిధంగా పాల విక్రయ కేంద్రాల వద్ద ముఖ్యంగా పాలను కొలిచే యంత్ర పరికరాలు ,పాల శాతం చూపించే పరికరాన్ని ఉంచి ప్రజలకు పాలను అమ్మే విధంగా చూడాలని అదేవిధంగా పాలను నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా, మున్సిపల్ అధికారులు చూపించిన కవర్లలో మాత్రమే ప్రజలకు ఇవ్వాలని పట్టణ ప్రజలు పలువురు కోరుతున్నారు

# జిల్లాలో విద్యాభివృద్ధికి విద్యాశాఖ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్ మార్చి7 :ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల విద్యాభివృద్ధికి విద్యాశాఖ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్ సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారులతో శనివారం కలెక్టరేట్లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంచడానికి కృషి చేయాలని, అదేవిధంగా 99 రోజుల ప్రణాళికలో భాగంగా పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచటం, పాఠశాలలో ఉన్న డిజిటల్ పరికరాలను వినియోగంలోకి తేవడం, పాఠశాల గ్రంథాలయాలను పునరుద్ధరించటం, మొదలగు పండ్లను చేపట్టి ప్రతిరోజు నివేదిక అందజేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ చేపడుతున్న అనేక కార్యక్రమాలపై విద్యాశాఖ ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించి, విద్యా శాఖలో పెండింగ్లో ఉన్న అన్ని రకాల రిపేర్లు , నిర్మాణ పనులను మార్చి నెల ఆఖరి కల్లా పూర్తి చేయాలని విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి పనులను త్రుతగతిన చేపట్టాలని ఎటువంటి ఆటంకాలు ఉన్నా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, పరీక్షల ప్రశాంతంగా రాయటానికి విద్యార్థులను సన్నద్ధ పరచాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి కార్యక్రమాన్ని సమన్వయంతో చేసుకొని విద్యాశాఖను అభివృద్ధి పథంలో నడపాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలేషన్ అధికారి ఎస్ కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పరీక్షల విభాగం కార్యదర్శి ఎస్. మాధవరావు, జిల్లా సైన్స్ అధికారి సంపత్ కుమార్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరేష్ కుమార్, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల సేవలతో అభివృద్ధి దిశగా అన్నపురెడ్డిపల్లి మండలం

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



ఎర్రగుంట పిహెచ్సి వైద్యురాలు ప్రియాంక



అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ లాకావతు లక్ష్మి



ఎంపీడీవో మహాలక్ష్మి

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 7,ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతను గుర్తుచేసుకునే ప్రత్యేకమైన రోజు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమైనది. నేటి కాలంలో మహిళలు విద్య, ఆరోగ్యం, పరిపాలన, సామాజిక సేవలు వంటి అనేక రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో కూడా మహిళా అధికారుల సేవలు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారుతున్నాయి. మండలంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా అధికారులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. మండల అభివృద్ధి అధికారి మహాలక్ష్మి నాయకత్వంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అన్నపురెడ్డిపల్లి మండల ఎంపీఓ షబ్నా గ్రామపంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల అమలులో చురుకుగా పనిచేస్తున్నారు. అన్నపురెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లాకావత్ లక్ష్మి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. అలాగే మండల కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది కూడా ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సావిత్రి, ఎమ్మార్వో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాజేశ్వరి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నారు. కేజీబీవీ గర్ల్స్ హాస్టల్ ప్రత్యేక అధికారి శారద బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అలాగే టీ.జీ.టి.డబ్ల్యూ.యూ.ఆర్ జూనియర్ కళాశాల (బాలికలు) ప్రిన్సిపాల్ చైతన్య విద్యార్థులు క్రమశిక్షణతో చదువుల్లో రాణించేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి మండలానికి మంచి పేరు తీసుకురావడానికి ఆమె చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. మహిళలు ఒక కుటుంబాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తున్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, పరిపాలన, వ్యాపారం వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే సమాజ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల కృషిని గుర్తుచేసుకునే ప్రత్యేకమైన రోజు. మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది. మహిళలు బలంగా ఎదిగితే కుటుంబం, గ్రామం మరియు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పెద్దలు అభిప్రాయపడుతున్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు మండల వ్యాప్తంగా ప్రజలకు సేవలందిస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి.

- సర్పంచ్ బూరెడ్డి స్వాతి



**అశ్వాపురం, మార్చి 7, ప్రజా జ్యోతి దినపత్రిక** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం రామచంద్రపురం గ్రామ కార్యక్రమంలో సర్పంచ్ భూరెడ్డి స్వాతి మాట్లాడుతూ మహిళా, సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక రాజకీయ విజయాలను గుర్తించే రోజు అని మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందుకు సాగాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ బురెడ్డి స్వాతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది , ఆశా వర్కర్లు, వివో ఏ లు, మహిళ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో అన్ని రంగాలలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. అనంతరం వృద్ధులైన వయోజన విద్య ఉల్లాస్ ప్రోగ్రాం లో అక్షరమాల కార్యక్రమాన్ని సర్పంచ్ స్వాతి ప్రారంభించారు. 10వ తరగతి పరీక్షలు దృష్ట్యా పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి పెన్నులు, ప్యాడ్లు, స్కేలు పంపిణీ చేశారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం





- కోరం పుల్లయ్య - సింగమ్మ మెమోరియల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం



**ఇల్లందు, మార్చి 7, ప్రజాజ్యోతి:** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం స్థానిక జెకె కాలనీ లోని సింగరేణి క్రీడా మైదానంలో కోరం పుల్లయ్య- సింగమ్మ మెమోరియల్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన కోరం పుల్లయ్య- సింగమ్మ మెమోరియల్ ఫుట్బాల్ పోటీలను మూడు సంవత్సరాల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. తన తల్లి 1980లో మృతి చెందారని, తన తండ్రి ఏడాదిన్నర క్రితం మృతి చెందినట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని గెలిచినవారు గర్వపడవద్దని, ఓడినవారు నిరుత్సాహానికి గురి కావద్దని సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వారి ప్రతిభను చాటాలని కోరారు. అనంతరం జరిగిన కోరం టీమ్, మణుగూరు జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్ లో కోరం టీమ్ 48 గోల్స్, మణుగూరు 9 గోల్స్ చేయడంతో కోరం టీమ్ విజయం సాధించింది. గార్ల, కొత్తగూడెం మధ్య రెండవ మ్యాచ్ జరగగా కొత్తగూడెం 39 గోల్స్, గార్ల 11 గోల్స్ చేయగా కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెల రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, ఇల్లందు తహసిల్దార్ కోట రవి కుమార్, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, టోర్నమెంట్ నిర్వాహకులు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ వార్డు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేటి నుంచి హెచ్ పీవీ టీకా కార్యక్రమం

- జిల్లాలోని 8 ఆసుపత్రుల్లో ప్రారంభం
- 10,393 మంది బాలికలు గుర్తింపు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రతినిధి , మార్చి 7,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పీవీ టీకా కార్యక్రమాన్ని ఆదివారం నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు. జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ టీకా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కొత్తగూడెం జనరల్ ఆసుపత్రి, పాల్వంచ ఆసుపత్రి, ఇల్లందు ఆసుపత్రి, అశ్వారావుపేట ఆసుపత్రి, బూర్గంపహాడ్ ఆసుపత్రి, మణుగూరు ఆసుపత్రి, భద్రాచలం ఆసుపత్రి, చర్ల ఆసుపత్రుల్లో టీకా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.మొత్తం మూడు నెలలపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మొదటి విడతగా వైద్య సేవల పరిధిలోని ఆసుపత్రుల్లో ఒక నెలపాటు నిర్వహించనున్నారు. అనంతరం రెండు నెలల పాటు ఇరవై నాలుగు గంటలు సేవలు అందించే జిల్లా ఆసుపత్రుల పరిధిలోని కేంద్రాల్లో టీకాలు అందించనున్నారు. తరువాత ఈ కార్యక్రమం జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ టీకా కార్యక్రమానికి 14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలు అర్హులని తెలిపారు. టీకా వేయించుకునే బాలికలకు తల్లిదండ్రుల అనుమతి పత్రం తప్పనిసరి. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న వారికి టీకా ఇవ్వబడదని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఒకే మోతాదు టీకా ఇవ్వనున్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,393 మంది బాలికలను ఈ కార్యక్రమానికి గుర్తించినట్లు తెలిపారు. కొత్తగూడెం జనరల్ ఆసుపత్రిలో కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, పట్టణ మేయర్ గణేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పాల్వంచ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అంకిత్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్




**మణుగూరు,మార్చి 07(ప్రజాజ్యోతి ):** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు, పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించేందుకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ బండారి సుధారత్న, అన్నారు. మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించేందుకు ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకుని విజ్ఞానవంతులుగా ఎదగాలని సూచించారు. ఉద్యమాలతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం టాలెంట్ టెస్ట్ల వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. మణుగూరు మండలంలోని 10 కేంద్రాలలో సుమారు 600 మంది పదవ తరగతి విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం విశేషమని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ హైజాక్ థామస్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని, ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు మంచి ప్రాక్టీస్ కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొమరం కాంతారావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కన్వీనర్ మాదాసు అఖిల్, మాజీ నాయకులు దడిగల శ్రీకాంత్, అలాగే తోలెం జ్యోతిక, తరుణ్, ప్రేమ్, మనోజ్, చరణ్, తేజ, హర్ష, లోహిత్, హరి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు _ట్రాన్స్ జెండర్ పర్సన్స్ కు ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం సబ్సిడీ పంపిణీ

- దివ్యాంగుల కు ట్రాన్స్ జెండర్స్ కు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలను _సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి7 :ప్రజా జ్యోతి** దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు, జిల్లాలోని దివ్యాంగులు సహాయ ఉపకరణాల కొరకు ఇటీవల టీజీఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని జిల్లా సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసిన అనంతరం వారికి తెలంగాణ వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ ద్వారా అందించే సహాయ ఉపకరణాలను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు వారి దిన వారి చర్యలలో సహాయ ఉపకారణములు ఎంతో ఉపయోగపడతాయని, లబ్ది దారులు జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. రెట్రో ఫిట్టెడ్ మోటర్ వెహికల్స్ (స్కూటీ) అర్హులైన లబ్ది దారులకు సి.ఎస్.ఆర్. ద్వారా సహాయ ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటామని, జాబితా తయారు చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ట్రాన్స్ జెండర్ పర్సన్స్ సమాజంలో వివక్షకు గురికాకుండా సొంతంగా ఉపాధి పొందేలా ప్రభుత్వం ఋణాలు మంజూరు చేస్తుందని ఐదుగురికి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వారి సొంత కాళ్ల మీద నిలబడాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రెట్రో ఫిట్టర్ మోటార్స్ వెహికల్స్ 25, బ్యాటరీ ట్రై సైకిళ్లు-7, బ్యాటరీ వీల్ చైర్ 7, దివ్యాంగుల ఎకనమిక్ రీహాబిలిటేషన్ సబ్సిడీ 8 మందికి, వివాహ ప్రోత్సాహక బహుమతి 8 మందికి, ట్రాన్స్ జెండర్స్ ఆర్థిక పునరావస పథకం సబ్సిడీ 5 మొత్తం 60 మంది లబ్ధిదారులకు అందచేయడం జరిగిందన్నారు, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పంపిణీ కార్యక్రమంలో. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎన్. శ్యామల కార్పొరేటర్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండపునేని సతీష్, సిబ్బంది వరప్రసాద్, నాగేశ్వరరావు, నరేష్, ప్రవీణ్ , దివ్యాంగులు పాల్గొన్నారు.





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి 7:,ప్రజా జ్యోతి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి వైద్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు మొత్తం 99 రోజులపాటు చేపట్టనున్న కార్యాచరణపై జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోజువారీ వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మొత్తం కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు.మొదటి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా–శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు , వృద్ధుల ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న సుమారు లక్షా 80 వేల స్వయం సహాయక సంఘాల మహిళలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు , పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని . ఎన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారో, ఎన్ని చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించారో సంబంధిత నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ప్రభుత్వ ఆస్తుల ధృవీకరణ వంటి పరిపాలనా అంశాలను కూడా సమాంతరంగా సరిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయం సహాయక సంఘాల మహిళల కోసం హెల్త్ ప్రొఫైల్ తయారీ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా డే కేర్ క్యాన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవల మ్యాపింగ్ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న టీబీ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు జిల్లాలో టీబీ కేసులను గుర్తించడంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. టీబీ పరీక్షల నిర్ధారణకు అవసరమైన కిట్ల వివరాలను నివేదికలో అందించాలని ఆదేశించారు. ఎండలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణకు అవసరమైన అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినంతగా నిల్వ ఉంచాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.మే 16 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ మెడికల్ వాహనాల ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి కల్తీ ఆహార పదార్థాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ దుకాణాలు వంటి ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కలుషిత ఆహారంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించాలని సూచించారు. జిల్లాలో శిశు మరణాల రేటు శూన్యానికి చేరుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న సామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి మహిళా శిశు సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వైద్యశాఖ పనితీరుపై అన్ని పారామీటర్లలో ప్రతినెల సమగ్ర నివేదికను అందించాలని డీఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది కొరతపై అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డి సి హెచ్ ఓ రవి బాబు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యుటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే వీకే కోల్ మైన్ లో నియమించాలి

- **సీఎండీ కి వినతిపత్రం అందచేసిన గుర్తింపు సంఘం నాయకులు**

**కొత్తగూడెం సింగరేణి, మార్చి 7 – ప్రజాజ్యోతి:**గౌతంఖని ఓపెన్ కాస్ట్ మూసివేసిన తరువాత జెవిఆర్ ఓసికి డిప్యూటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి వీకే కోల్ మైన్ లో నియమించాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి,బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు, కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ కోరారు. కొత్తగూడెం ఏరియా వీకే కోల్ మైన్ లో శనివారం ఉదయం సంస్థ (సి అండ్ ఎండీ)బుద్ద ప్రకాష్ జ్యోతి, చేతులమీదుగా బొగ్గు రవాణాను ప్రారంభించడానికి వచ్చిన సీఎండీ ని కలిసి సమస్యలపై వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎఐటియుసి నాయకులు మాట్లాడుతూ... అదేవిధంగా కోల్ క్రషర్స్, బొగ్గు రవాణా అన్నీ కూడా సింగరేణి సిబ్బంది తోనే నడిపించి కొత్తగూడెం ఏరియా మనుగడను కాపాడాలని కోరారు,అదేవిధంగా వీకే కోల్ మైన్ నందు సరిపడ సిబ్బంది లేక సరైన ఇన్ఫ్రాస్ట్రక్షన్స్ లేక ఇబ్బంది పడుతున్నారని వాటిపై కూడా దృష్టిసారించి వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ప్రైవేటీకరణ చేసినట్లయితే కొత్తగూడెం లో సింగరేణి కార్మికుల సంఖ్య



తగ్గిపోతే కొత్తగూడెం ఏరియా లో ప్రజానీకం మరియు వ్యాపారవర్గం కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా మనుగడ లేకుండా పోతుంది ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితిలో డిప్యుటేషన్ మీద వెళ్ళిన కార్మికులను తిరిగి వీకే కోల్ మైన్ లో నియమించి వీకే కోల్ మైన్ ను సింగరేణి కార్మికులు తోనే నడిపించి,కొత్తగూడెం ఏరియా మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, పిట్ కార్యదర్శిలు ఏం ఆర్ కే ప్రసాద్, మధు కృష్ణ, కమల్, సౌజన్య, నాయకులు హీరాలల్, మెంగన్ రవి, బండారి మల్లయ్య,తాతి దారులు పాల్గొన్నారు.

## శాంతి విద్యానికేతన్ లో ఘనంగా 'సైన్స్ ఫెయిర్ ప్రారంభించిన ఎంఈఓ శాంతారావు

**ఆళ్ళపల్లి. మార్చి 7. ప్రజాజ్యోతి** మండల కేంద్రం లో శనివారం శాంతి విద్యానికేతన్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శాంతారావు,ప్రభుత్వ వైద్యురాలు. సంఘమిత్ర. వికార్ జనరల్ రెవరెండ్ ఫాదర్ తప్పేట శౌరి, సిద్దెల జేసు ప్రసాద్, గట్ట అరుణ్ పౌల్ రాజు, విజయరావు, జయనంద్. మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించిన (ఎంఈఓ) విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పనులను వినియోగించుకోవాలి

- **ఉపాధి హామీ పని జరిగే ప్రదేశాన్ని పరిశీలించిన ఎంపీడీవో**



**టేకులపల్లి,మార్చి07,ప్రజాజ్యోతి:** ఉపాధి హామీ పనులను జీవనోపాధి కోసం వినియోగించుకోవాలని టేకులపల్లి ఎంపీడీవో బైరు మల్లీశ్వరి పేర్కొన్నారు. శనివారం టేకులపల్లి మండలం బద్దు తండ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారి బైరు మల్లేశ్వరి పరిశీలించారు. ఉపాధి హామీ పనిలో 87మంది వేతన దారులు పనిచేయడం జరిగింది. ఉపాధి హామీ కూలీలతో ఎంపిడిఓ మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న ఫేస్ అతంటికేషన్ యాప్ అమలులో సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పని వద్దకు కూలీలు మంచి నీరు,భోజనం తెచ్చుకుని ప్రభుత్వం నిర్దేశించిన పనిని రూ 307/– లను పూర్తి చేయాలని కూలీలను కోరడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో పశువుల కొరకు మేకల పెంపకం కొరకు నూతనంగా షెడ్లు మంజూరు చేయబడతాయని వారికి ఈ ఈ సందర్భంగా రైతులకు, కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది.కూలీలు వంద రోజులు పూర్తి చేయాలని ఎంపిడిఓ కోరడం జరిగింది.ఈ ప్రాంతంలో వున్న ప్రభుత్వ పాఠశాలను, మరుగుదొడ్లను పరిశీలించి, వసతుల గురుంచి అడిగి తెలుసుకోన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్,క్షేత్ర సహాయకులు దరావత్ తులసీరాం పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

- **ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు**





**అన్నపురెడ్డిపల్లి, మార్చి 7,ప్రజా జ్యోతి:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శనివారం విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అన్నదేవంలో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం మండల విద్యా వనరుల కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో కూడా స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి చెత్తను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహాలక్ష్మి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామాలు శుభ్రంగా ఉండేలా ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా మారుతాయని ఆమె పేర్కొన్నారు.చెత్త తొలగింపు మరియు పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాల వల్ల మండల కేంద్రంలోని పలు ప్రాంతాలు శుభ్రంగా మారడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీఓ సబ్బు, మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నాగారం కాలనీలో ఉపాధి హామీ పనుల పరిశీలన

- ఎన్‌ఎంఎంఎస్ యాప్ వినియోగంపై కూలీలకు అవగాహన
- ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో పోరండ్ల రంగా
- ఎన్‌ఎంఎంఎస్ ద్వారా హాజరు నమోదు విధానంపై కూలీలకు సూచనలు
- నాగారం కాలనీలో ఉపాధి హామీ పనుల తనిఖీ
- పనిస్థలాల్లో ఎన్‌ఎంఎంఎస్ యాప్ వినియోగంపై సమీక్ష



**పాల్వంచ, మార్చి 7, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలం నాగారం కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఈరోజు ఏపీవో పోరండ్ల రంగా పరిశీలించారు. ఎన్.ఎం.ఎం.ఎస్ మొబైల్ యాప్ ద్వారా కూలీల హాజరు నమోదు చేసే విధానం, దానికి పట్టే సమయం తదితర అంశాలను ఆయన సమీక్షించారు.పనుల వద్ద మేట్లు ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్‌ను ఎలా వినియోగిస్తున్నారో పరిశీలించి, అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు. కూలీలు ప్రతిరోజూ ఉదయం పని ప్రారంభానికి ముందుగానే పనిస్థలానికి చేరుకుని, వ్యక్తిగతంగా ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా ఫోటో తీసి హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే నాలుగు గంటల అనంతరం రెండోసారి ఫోటో తీసిన తర్వాత మాత్రమే పనిస్థలం నుండి వెళ్లాలని ఆయన కూలీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్.ఏ శంకర్ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నమూనా పార్లమెంట్ ప్రదర్శనతో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన







**పాల్వంచ, మార్చి 7, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల (బాలురు) లో ఈరోజు విద్యార్థుల చేత నమూనా పార్లమెంట్ (మాక్ పార్లమెంట్) కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలల కార్యక్రమాల భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పార్లమెంట్ విధానాలను ప్రదర్శించారు.ఈ నమూనా పార్లమెంట్‌లో స్పీకర్‌గా నూతన్ కుమార్, ప్రధానమంత్రిగా శ్రీరామ్ చంద్ర మూర్తి, ప్రతిపక్ష నాయకునిగా రాహుల్ బాధ్యతలు స్వీకరించి సభను సమర్థంగా నిర్వహించారు. ఇతర మంత్రిత్వ శాఖల పాత్రలను కూడా విద్యార్థులు పోషిస్తూ నిజమైన పార్లమెంట్ తరహాలో చర్చలు సాగించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా కొత్త మంత్రిత్వ శాఖల ప్రమాణస్వీకారం, ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు (ఇరాన్–ఇజ్రాయిల్ దాడులు), సోషల్ మీడియా ప్రభావం, మహిళల రక్షణ మరియు సంక్షేమ పథకాలు, అలాగే పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, వాగ్దాటి, సమస్య పరిష్కార నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు, రాజ్యాంగ వ్యవస్థ అమలు విధానాలు, జాతీయ సమైక్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కలిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ యం. అన్వేష్, వైస్ ప్రిన్సిపల్ కె. శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరావు, గైడ్ టీచర్లు పి.వి.ఆర్. నర్సయ్య, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# టేకులపల్లిలో ఎమ్మెల్యే కోరం పర్యటన





- ఇందిరమ్మ ఇళ్ల శంకు స్థాపన ,శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి,మార్చి07,ప్రజాజ్యోతి :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండల మద్రాస్ తండా గ్రామంలోని పాఠశాల పారిశుద్ధ్య కార్మికులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిసి శ్రమదానం కార్యక్రమంలో పాలొగొన్నారు.,అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిధారులు బానోత్ రజిత –రాంబాబు,బానోత్ అనూష–సాయి లతో కలిసి గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిధారులు మాలోత్ కుమారి–బాలక్రిష్ణ, భుక్యా సునిత–శ్రీనులతో కలిసి శాసన సభ్యులు కోరం కనకయ్య భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,స్థానిక సర్పంచ్ మాలోత్ గాంగ్లీ,ఎంపీడీఓ మల్లీశ్వరీ, మండల పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, హౌసింగ్ ఏఈ నునావత్ గణేష్, సీఐ సత్యనారయణ,ఎస్ఐ రాజేందర్, పలు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# పాల్వంచ మండలంలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా 2వ రోజు కార్యక్రమాలు



**పాల్వంచ, మార్చి 7, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలు శనివారం నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం భాగంగా మండలంలోని 36 గ్రామపంచాయతీల పరిధిలో విస్తృతంగా పనులు చేపట్టారు.గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మార్కెట్లు, హాస్టళ్లు, బస్ స్టాండ్లు అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్వహణ మరియు అభివృద్ధికి సంబంధించిన పనులను చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అదనపు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, జీపి స్థాయి ఉద్యోగులు అలాగే స్థానిక ప్రజలు సైతం చురుకుగా పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ స్థాయిలో వివిధ రకాల పనులను సమిష్టిగా నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించారు.ప్రజల సహకారంతో ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి మండల అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# చలివేంద్రాలు ఏర్పాటు



**పినపాక,మార్చి 07(ప్రజాజ్యోతి):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జానంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని సర్పంచ్ ఉమామహేశ్వరి తెలియజేశారు. స్థానిక సెక్రటరీ కాజా హుస్సేన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద,ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రదేశాల్లో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు, గ్రామస్తులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచామన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేసినట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. గ్రామస్తులు ఈ సేవను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# బంధగిరి నగరంలో మళ్లీ రగిలిన పోడు వివాదం

- ట్రెంచ్ పనులు ఆపిన గిరిజన రైతులు



**పినపాక,మార్చి 07 (ప్రజాజ్యోతి):** పినపాక మండలం బోటు గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బంధగిరి నగరంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం తెల్లవారుజామున అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పోడు భూముల్లో ట్రెంచ్ (Trench) ఏర్పాట్లు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆ భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన పోడు రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ట్రెంచ్ పనులను ఆపే ప్రయత్నం చేశారు.పొద్దుపొడవకముందే ప్రారంభమైన ఈ కార్యక్రమం క్రమంగా ఉద్రిక్తతకు దారితీసింది. అటవీ శాఖ అధికారులు తమ విధి నిర్వహణలో భాగంగా ట్రెంచ్ పనులు చేపడుతున్నామని చెప్పగా, పోడు రైతులు తమ పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూములని వాదిస్తూ పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ, బీట్ ఆఫీసర్లు సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను చర్చల ద్వారా పరిష్కరించే ప్రయత్నం చేశారు. అయితే పోడు రైతులు తమ భూములను వదులుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. తమకు వారం రోజుల సమయం ఇవ్వాలని, ఈలోగా స్థానిక ఎమ్మెల్యేను మరియు జిల్లా కలెక్టర్‌ను కలసి తమ సమస్యను వివరించుకుంటామని అధికారులను వేడుకున్నారు.పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో అటవీ శాఖ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. రైతులు అధికారులను కాళ్లు పట్టుకుని తమ భూములు వదిలేయాలని వేడుకోవడం అక్కడ ఉన్న వారిని భావోద్వేగానికి గురిచేసింది.ఇదిలా ఉండగా అటవీ శాఖ అధికారులు పోడు రైతులు తమ భూములపై హక్కులు ఉన్నట్లు రాతపూర్వకంగా ఆధారాలు ఇవ్వాలని కోరారు. అయితే దీనికి పోడు గిరిజనులు అంగీకరించలేదు. దీంతో వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది.ఈ విషయం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మడివి రమేష్‌సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతుల పక్షాన అటవీ శాఖ అధికారులతో చర్చలు జరిపారు.చర్చల అనంతరం మంగళవారం వరకు గిరిజన రైతులకు సమయం ఇస్తామని అధికారులు తెలిపారు. ఈలోగా తమకు సంబంధించిన సరైన ఆధారాలను లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు. లేదంటే మంగళవారం నుంచి మళ్లీ ట్రెంచ్ పనులు ప్రారంభిస్తామని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు.ఈ పరిణామాలతో గిరిజన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ భూములను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బంధగిరి నగరంలో పోడు భూముల సమస్య మళ్లీ ఉత్కంఠభరిత పరిస్థితులను సృష్టించింది

# పాల్వంచలో బైక్ దొంగ అరెస్ట్ – ఆరు వాహనాలు స్వాధీనం

- జిల్లా వ్యాప్తంగా 18 బైక్ దొంగతనాలు చేసిన నిందితుడు పట్టివేత



**పాల్వంచ, మార్చి 7 ప్రజాజ్యోతి:** పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న వరుస బైక్ దొంగతనాలపై పోలీసులు కీలక పురోగతి సాధించారు. వాహనాల తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా ప్రవర్తించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా పలు బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు బయటపడింది. అతన్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి ఆరు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం పాల్వంచ మండలం సోములగూడెం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భద్రాచలం నుంచి పాల్వంచ వైపు వస్తున్న ఒక వ్యక్తి పోలీసులను చూసి వెనుదిరిగాడు. అతని ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అతను ఉపయోగిస్తున్న టీఎస్04ఈజే2901 నంబర్ గల గ్లామర్ మోటార్ సైకిల్ దొంగతనం చేసినదిగా తేలింది. అనంతరం మరింతగా విచారించగా నిందితుడు కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు ప్రాంతాల్లో మొత్తం 18 మోటార్ సైకిళ్లను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇప్పటివరకు ఆరు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వాహనాల కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అరెస్ట్ అయిన నిందితుడు సోంతాపురి రమేష్ (39), తండ్రి రాములు, వృత్తి కూలి, నివాసం సుబ్బంపేట గ్రామం, చర్ల మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఏపీ20పీ8399 గ్లామర్, టీఎస్04ఈడి5762 స్ప్లెండర్ ప్రో, టీఎస్28ఈ2745 గ్లామర్, ఏపీ20ఏఎం5759 స్ప్లెండర్ ప్లస్, టీఎస్04ఈఏ5644 స్ప్లెండర్ ప్లస్, టీఎస్04ఈజే2901 గ్లామర్ మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మిగిలిన వాహనాల కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఐటీడీఏలో పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమం

- పారిశుద్ధ్య చర్యల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



**భద్రాచలం, మార్చి 7,ప్రజాజ్యోతి :** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం భద్రాచలం ఐటీడీఏలో పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీడీఏ వివిధ విభాగాల యూనిట్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఐటీడీఏ చిల్డ్రన్స్ పార్క్, పరిసర ప్రాంతాలు, ఐటీడీఏ వెనుక భాగం, నివాస గృహాల ఆవరణలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. కార్యాలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పది రోజుల కార్యాచరణలో భాగంగా పెండింగ్ ఫైళ్లు, పారిశుద్ధ్యం, అసంపూర్ణ నిర్మాణాలు, మరమ్మత్తులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్యాలయంలో ఉన్న పనికిరాని వస్తువులను తొలగించి ప్రతి విభాగాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.అదేవిధంగా ఐటీడీఏ ప్రాంగణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో కూడా సిడిపిఓ జ్యోతి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, సిబ్బంది కలిసి పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, ఏసీఎంఓ రమేష్, ఏపీవో పవర్ వేణు, పివిటీజీ అధికారి గన్యా, మేనేజర్ ఆదినారాయణతో పాటు ఐసిడిఎస్ సిబ్బంది సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్లు అనసూయ, చంద్రకళ, వివిధ విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.<

## ఈనెల 9న పాల్వంచలో అథ్లెటిక్స్ ఎంపికలు

**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి7 :ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 న పాల్వంచ, శ్రీనివాస్ కాలనీలో గల స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే. మహీధర్ శనివారం విలేకరులకు తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 15వ తేదీన హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపికల వివరాలను వెల్లడించారు, 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు – 60 మీటర్లు, 600 మీటర్లు, 20 సంవత్సరాల లోపు బాలబాలికలకు , స్త్రీ, పురుషులకు – 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెం లు ఉంటాయన్నారు, జిల్లాలోని క్రీడాకారులు 9వ తేదీ ఉదయం 8 గంటలకు పాల్వంచ, శ్రీనివాస్ కాలనీ గ్రౌండ్‌లో జిల్లా అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ వద్ద రిపోర్ట్ చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు: 9963659598 ను సంప్రదించవచ్చు.

## దైవ ప్రత్యక్షత రాకడ మహిమ సభల' పోస్టర్ల ఆవిష్కరణ

- ఆధ్యాత్మిక సభలు విజయవంతం కావాలి : ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,మార్చి 7,ప్రజాజ్యోతి :** కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ గొల్లగూడెం ప్రాంతంలోని చర్చి ఆధ్వర్యంలో ఈ బుధవారం నిర్వహించనున్న 'దైవ ప్రత్యక్షత రాకడ మహిమ సభల' ప్రచార వాల్ పోస్టర్లను శనివారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సభలు సమాజంలో శాంతి, సోదరభావాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. చర్చి పాస్టర్ రెవెరెండ్ పి. ఆశీర్వాదం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సభలకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల లక్ష్మణ్, సిపిఐ నాయకులు, ప్రజా ప్రతినిధులు బోయిన విజయ్‌కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, బొంకూరు పరమేష్, అజీజ్, పొలమూరి శ్రీనివాస్, యాండ్ర మహేష్, బొమ్మెర శ్రీనివాస్, రాజు, విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఒద్ది పేటలో అగ్ని ప్రమాదం

- షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**చర్ల, మార్చ్ 07:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని ఒద్ది పేట గ్రామంలో శనివారం షార్ట్ సర్క్యూట్ తో ఆ గ్రామానికి చెందిన ఉయిక .రాము పూరి ఇల్లు పూర్తిగా దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయామని ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని దాతలు మా కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుకున్నారు .ఈ సందర్భంగా ఇంటి యజమాని మాట్లాడుతూ చర్ల మండల కేంద్రంలో ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేసి ఉంటే మా కుటుంబానికి ఇంత నష్టం వాటిల్లేది కాదని ఇప్పటికైనా చర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను వేడుకున్నారు.

## సింగరేణి సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి7: ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సిఎండి డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, పరస్పర సహకారంపై వారిరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు

## దమ్మపేట జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె
- కీ.శే. పానుగంటి సత్యం జ్ఞాపకార్థం విద్యార్థికి నగదు బహుమతి



**దమ్మపేట, మార్చి 7, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. క్రీడలు, చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సర్పంచ్ పగడాల రమాదేవి లను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ పాఠశాలలో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్య, యోగా, కరాటే, క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పి.ఎం శ్రీ పథకం కింద విద్యార్థులకు విద్యా టూర్లు కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. ఇక పంచాయతీ 6వ వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ తమ తండ్రి దమ్మపేట మాజీ ఎంపీపీ, సర్పంచ్ కీ.శే. పానుగంటి సత్యం జ్ఞాపకార్థం గత సంవత్సరం పదవ తరగతిలో 566 మార్కులు సాధించి ఐఐఐటీ సీటు పొందిన ఎస్.కే. నాసియా తల్లిదండ్రులను సన్మానిస్తూ రూ.5,000 నగదు ప్రోత్సాహం అందజేశారు. ప్రతి సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఇదే విధంగా ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ జగపతి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి చిట్టిబాబు, కేవీ సత్యనారాయణ, పాకనాటి శ్రీను, ఎస్.కే. గోరె, ఎస్.కే. రహీం, తాళ్ల శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఉయ్యాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**భద్రాచలం,మార్చి 7,ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న అడ్వకేట్ సంధ్యను బిఆర్ఎస్ నాయకులు సత్కరించారు. అలాగే పట్టణంలో సేవలందిస్తున్న ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులను, కళ్యాణకట్ట వద్ద తలనీలాలు తీసే పనిలో ఉన్న ఐదుగురు మహిళలను శాలువాలు కప్పి అభినందించి ఘనంగా సత్కరించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ప్రియాంక, మాజీ ఎంపీపీ శాంతమ్మ, తెల్లం కామేశ్వరి, రమాదేవి, భవాని, కుమారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## 14 ఏళ్లు దాటిన ఆడపిల్లలందరూ హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలి

- బూర్గంపహాడ్ సీహెచ్సీ సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు



**బూర్గంపహాడ్, మార్చి 7 (ప్రజా జ్యోతి):** 14 ఏళ్లు దాటిన ఆడపిల్లలందరూ హెచ్పీవీ(గర్భకోశ ముఖద్వార క్యాన్సర్) నివారణ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని బూర్గంపహాడ్ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ సీహెచ్సీ ఆసుపత్రిలో తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈవో యదుసింహరాజు, ఐసీడీఎస్ సీడీపీవో రేవతి తదితర మండలస్థాయి అధికారులతో ఆయన అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కంటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సూచన మేరకు 14 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్లకు గర్భకోశ ముఖద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ను వేయడం జరుగుతుందని, ఇందుకోసం మండలంలో ఆశాల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి పాఠశాలలు, వసతిగృహాల్లో 564 మంది ఆడపిల్లలను గుర్తించడం జరిగిందని తెలిపారు. బూర్గంపహాడ్ సీహెచ్సీ ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతిరోజూ 25 నుంచి 50 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పిల్లల తల్లిదండ్రులు సహకరించి ఆడపిల్లలు వ్యాక్సిన్ వేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ సీహెచ్సీ ఆసుపత్రిలో ఆదివారం 9 గంటలకు లాంఛనంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీహెచ్వి విజయ, హెచ్ఐవో రవి, మండల స్థాయి సిబ్బంది, ఆశా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

- జామా మసీదులో ఘనంగా నిర్వహణ – పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,మార్చి 7,ప్రజాజ్యోతి :** పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు సోదరభావానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జామా మసీదులో శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని, రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి, సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండడమే భారతదేశ గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ శాంతులను నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో మత సామరస్యాన్ని కాపాడటంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మత పెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు నయీమ్ ఖురేషి, అబీద్ హుస్సేన్, అస్మత్, తాజుద్దీన్, యాకుబ్ సహేబ్, షిరాజ్, యూసుఫ్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్కుమార్, దర్గయ్య, పి. సత్యానారాయణ చారి, మన్నాన్, ఫహీమ్, అజీజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,మార్చి 7,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి కే. కరణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి హాజరై మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని, ఇంకా అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలు అధిరోహిస్తేనే సమాజ అభివృద్ధి, కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి గ్రంథాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కే. కరణకుమారి, కార్యాలయ ఇన్చార్జి ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జి. మణిమృదుల, గ్రంథపాలకులు వాణి, రుక్మిణి, గీతతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురు అరెస్ట్

- తలపై రోకలిబండతో దాడి – తీవ్రంగా గాయపడిన బాధితుడు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , మార్చి 7,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని నెహ్రూ బస్తి ప్రాంతంలో వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురు నిందితులను కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం నెహ్రూ బస్తి రైల్వే పట్టాల సమీపంలో ఈ నెల 4వ తేదీన నరేష్ కోరి (40) అనే వ్యక్తిపై దాడి జరిగింది. రైల్వే పట్టాల వద్ద ఉన్న కిరాణా దుకాణం వద్ద తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నాతరి శ్రీనాథ్, లోకేష్, శివ సంజయ్, వసుకుల ఉదయ్, నాతరి రాజేశ్వరరావు అలియాస్ ఐలయ్య కలిసి నరేష్పై దాడికి దిగారు. ఈ సందర్భంగా రోకలిబండతో నరేష్ తలపై బలంగా కొట్టడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. తలకు పలుచోట్ల గాయాలు కావడంతో స్పృహ కోల్పోయి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం నెహ్రూ బస్తి ప్రాంతానికి చెందిన నిర్మల అనే మహిళకు చెందిన రెండు అంతస్తుల భవనాన్ని నాతరి రాజేశ్వరరావు అలియాస్ ఐలయ్య కొంతకాలం క్రితం ఆక్రమించినట్లు తెలిసింది. నిర్మల ఐలయ్య వద్ద నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు సమాచారం. అనారోగ్య కారణాలతో నిర్మల ఆ ఇంటిని ఖాళీ చేసి వెళ్లడంతో ఐలయ్య గత 18 నెలలుగా తన కుటుంబంతో అక్కడే నివాసం ఉంటున్నాడు. అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పినా ఇల్లు ఖాళీ చేయకపోవడంతో ఈ విషయంలో నరేష్ నిర్మలకు మద్దతు ఇచ్చాడు. దీంతో నరేష్పై కక్ష పెంచుకున్న నిందితులు ఉద్దేశపూర్వకంగా దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అనంతరం వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు వన్టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు

## అన్నిరంగాల్లో మహిళలు రాణించాలి -సర్పంచ్, ఉపసర్పంచ్ లు



**బూర్గంపహాడ్, మార్చి 7 (ప్రజా జ్యోతి):** నేటి ఆధునిక యుగంలో మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని బూర్గంపహాడ్ సర్పంచ్, ఉపసర్పంచ్ లు మందా నాగరాజు, గుండె వెంకన్నలు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బూర్గంపహాడ్ పంచాయతీ కార్యాలయంలో ఆరుగురు మహిళా వార్డుసభ్యులు, ఆరుగురు పంచాయతీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషుడి విజయం వెనుక స్త్రీ ఖచ్చితంగా ఉంటుందని వంటింటికే పరిమితం కాకుండా మహిళలు ఆయా వర్గాల్లో సత్తా చాటుతున్నారన్నారు. ఇంటి పనులే కాకుండా సమాజంలో సేవా కార్యక్రమాల్లో, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభాకర్, పంచాయతీ వార్డుసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**గాంధీనగర్, శ్రీరాంపురంలో...** మండల పరిధిలోని సారపాక పంచాయతీ గాంధీనగర్, శ్రీరాంపురం అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్, ఐటీసీ మిషన్ సునరేకల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ కిషోర్ నాయక్ హాజరై మహిళల ప్రాధాన్యతను వివరించారు. గర్భిణులు పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి విజేతలైన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రచన, సులోచన, ఐటీసీ సునరేకల్ సంస్థ కోఆర్డినేటర్లు అభిషేక్, భరత్, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.